## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి






మంగళవారం 5 మే 2026 | పేజీలు : 8

# ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం

### క్షేత్రస్థాయిలో పరిశీలించాలి: కలెక్టర్ హరిత

### మే 10లోగా స్వీయ గణన పూర్తి చేయాలని ఆదేశం



ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, ఎం.డేవిడ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, అధికారి, రెగ్యులర్, కాంట్రాక్ట్, పొరుగు సేవల ఉద్యోగులు ఇళ్ల గణనలో భాగంగా మే 10లోగా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. స్వీకరించిన ప్రధాన దరఖాస్తులు: చింతలమానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన డాకి నారాయణ గ్రామస్తులు నడుస్తున్న రహదారి ఆక్రమణపై చర్యలు కోరారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి



పోలీసుల పట్ల నమ్మకం పెరిగేలా విశ్వాసం కలిగించాలి

పోలీసు ముఖ్య కార్యాలయం నందు 24 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు

ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాల సమాచారం 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి ధాన్యము కొనుగోలు చేపట్టాలి




కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ భవన సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హరిత అనంతరం జిల్లా కలెక్టర్ కె హరిత అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యము కొనుగోలు చేపట్టాలని పౌరసరఫర శాఖ

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 4 ,( ప్రజాజ్యోతి ).**వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రైతులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిర్ణీత తేమశాతానికి రాగానే ధాన్యం తూకం వేసి, వెంటనే వరి ధాన్యాన్ని తరలించాల న్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు తమ ధాన్యాన్ని శుభ్రపరచి మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని వివరించారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీ కాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, 4,మే (ప్రజా జ్యోతి):**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించా లని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయా ల భవన సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు పాల్గొని అర్జీదారుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. నెన్నెల మండలం గంగారం గ్రామ సర్పంచ్ జాడి రాజ్ కుమార్ గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాల యాల ఏర్పాటుకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన బల్మూరి పద్మ తన ఇంటిపై అక్రమ నమోదు జరుగు తోందని, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.మంచిర్యాల పట్టణం రామ్‌నగర్‌కు చెందిన అంజయ్య తన కుమారుడికి పుట్టుకతో మూగ, చెవుడు సమస్యలున్నాయని, యూడీ ఐడీ కార్డు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ మిషన్ భగీరథ నీరు అందడం లేదని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించా లని కోరారు. వెల్గనూర్ గ్రామానికి చెందిన గడి కొప్పుల పద్మ తన భూమిని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. చెన్నూరు పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన అఫ్రోజ్ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను 30 రోజుల లోగా పరిష్కరించాల్సిందిగా లేకపోతే తిరస్కరణకు గల కారణాలను దరఖాస్తు దారులకు తెలియజేయాలని స్పష్టం చేశారు.దరఖాస్తుల వివరాలను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి రసీదు అందించాలని, అర్జీదారులు తమ దరఖాస్తుల స్థితిని ఆన్‌లైన్‌లో తెలుసు కునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీరు, కూర్చొనే సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో నిర్వహణ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 6న మెగా జాబ్ మేళా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 4 ,( ప్రజాజ్యోతి ).**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన కాలనీ, మైనారిటీ గురుకులము, ఆదిలాబాద్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలను అందించ నున్నాయి. ఐటీ, హెల్త్ కేర్, ఇండస్ట్రియల్, ఫార్మా, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, సేవా రంగాలకు చెందిన సంస్థలు పాల్గొననున్నాయి.పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను ఎంపిక చేసుకొని అవసరమైన ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. ఆసక్తి గల యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నమోదు కోసం వెబ్‌సైట్:**

అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, అనుభవ పత్రాలు తదితర అవసరమైన ధ్రువపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు: డివైఎస్ఓ, నిర్మల్ శ్రీ కాంత్ రెడ్డి మొబైల్ నం9346655441ని సంప్రదించాలన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**–ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల**



**నేరడిగొండ మే 04(ప్రజాజ్యోతి):**మండలంలోని కుమారి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు, గర్భిణీలకు మరియు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ.. కిషోర బాలికలు మరియు గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు.అనంతరం సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్నతో కలిసి బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న కోడిగుడ్లు, పాలు, బియ్యం మరియు బాలామృతాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని నిర్వహణ రిజిస్టర్లను, స్టాక్ వివరాలను వారు నిశితంగా పరిశీలించారు. కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు అర్హులందరికీ సక్రమంగా అందాలని వారు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వివో ఓబిఎస్, అంగన్వాడీ టీచర్ సుమలత, వివో లీడర్లు కీర్తి గౌడ్, కళ్యాణి, లావణ్య మరియు మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హోం గార్డు కుటుంబాని ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ

చనిపోయిన హోం గార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల చేతుల మీదుగా ముప్పై లక్షల ఆర్థిక సహాయం అందజేత



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 4 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ అనే హోం గార్డు కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈ సందర్భంగా యాక్సిడెంటల్ బెనిఫిట్ స్కీమ్ కింద మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, తన చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సంక్షేమం పట్ల ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం కొంతమేరకు ఆదరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన నిర్మల్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నిర్మల్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ పి.శ్రీనివాస్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 4 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ పి.శ్రీనివాస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని తెలిపారు.

# మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల వాడకం

### -- ఏఈఓ ఆర్.సాయి కీర్తన



**నేరడిగొండ, మే 04( ప్రజాజ్యోతి):**మండలంలోని కుమారి గ్రామంలో సోమవారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో గ్రామసభ నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ఆర్. సాయి కీర్తన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొదటగా రైతులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఏఈఓ సాయి కీర్తన మాట్లాడుతూ.. రైతులు మట్టి పరీక్షల ప్రాముఖ్యతను గుర్తించాలని సూచించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగానే ఎరువులను వాడాలని, ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించి భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. రసాయన ఎరువుల అతి వినియోగం వల్ల పెట్టుబడి పెరగడమే కాకుండా భూమి నిస్సారమవుతుందని తెలియజేశారు.జొన్న పంట కొనుగోలుపై రైతుల విన్నపం ప్రస్తుతం చేతికి వచ్చిన జొన్న పంటను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని రైతులు ఈ సందర్భంగా ఏఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ఎకరానికి 20 క్వింటాళ్ల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఏఈఓ స్పందిస్తూ.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న , ఉప సర్పంచ్ ఆడేపు రవి, పంచాయతీ కార్యదర్శి దత్తహరి, మాజీ ఉప సర్పంచ్ రాజు యాదవ్, కారోబార్ ఎన్. రాజు, వార్డు సభ్యులు శంభు, రైతులు బాధ వెంకటరమణ, బోమ్మడి వెంకటరమణ, ఈ. ప్రకాష్, అగ్గు జీవన్, బి. ప్రేమ్ సాగర్, సార్ల.లస్మన్న తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం

### క్షేత్రస్థాయిలో పరిశీలించాలి: కలెక్టర్ హరిత

### మే 10లోగా స్వీయ గణన పూర్తి చేయాలని ఆదేశం



**ఆసిఫాబాద్, మే 4 ప్రజా జ్యోతి** ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, ఎం.డేవిడ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, అధికారి, రెగ్యులర్, కాంట్రాక్ట్, పొరుగు సేవల ఉద్యోగులు ఇళ్ల గణనలో భాగంగా మే 10లోగా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. స్వీకరించిన ప్రధాన దరఖాస్తులు: చింతలమానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన డాకి నారాయణ గ్రామస్తులు నడుస్తున్న రహదారి ఆక్రమణపై చర్యలు కోరారు. చింతలమానేపల్లికి చెందిన హాజరౌ అమృత పట్టా భూమిలో ఇతరులు బలవంతంగా ఇళ్ల నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కాగజ్‌నగర్ మారుతినగర్‌కు చెందిన గాడే స్వాతి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కోరారు. బెజ్జూరు మండలం ఎల్కపల్లికి చెందిన తైదల రాజేశ్వరి ఇందిరమ్మ మొదటి జాబితాలో పేరున్నా ఇల్లు మంజూరు కాలేదని విన్నవించారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన పుస్తం పూజిత లిస్టు 3 నుంచి లిస్టు 1కి మార్చాలని కోరారు. పెంచికలపేట మండలం పోతేపల్లి గ్రామస్తులు సర్వే నెం.190, 191లను రెవెన్యూ, అటవీ శాఖ సంయుక్త సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రెబ్బెన మండలం ఎదవెల్లికి చెందిన ముంజం భాస్కర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోరారు. చింతలమానేపల్లి మండలం బాలాజీ అనకోడాకు చెందిన కామ్రే శంకర్ పట్టా భూమిలో ఇతరుల పేర్లు నమోదయ్యాయని, తొలగించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 4 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని



అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన మైనారిటీ విద్యార్థులకు సన్మానం



**మంచిర్యాల, 4,మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సోమవారం కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థు లకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించా లని సూచించారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి నీరటి రాజేశ్వరి, ఆర్ఎల్సీ (ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలు) షాగుఫ్త ఫిర్దోస్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.డి. రిజ్వాన్, విజిలెన్స్ ఆఫీసర్ ఎం.డి. తాహేరుద్దీన్, చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపాల్ బి. గోపి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి. సమ్మయ్య, బెల్లంపల్లి ప్రిన్సిపాల్ ఎం.డి. నీలు తదితరులు పాల్గొన్నారు.

## మండల బీజేపీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు



**జన్నారం,మే4(ప్రజాజ్యోతి)**అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా జన్నారం మండల బీజేపీ అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సోమవారం గెలుపు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్, ప్రధాన కూడలిలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు."భారత్ మాతా కీ జై", "జై బీజేపీ" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు మూడు రాష్ట్రాల్లో బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రజలు గుర్తించారని తెలిపారు.తెలంగాణలో కూడా రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు, యువ మోర్చా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీల కార్యక్రమానికి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**సోనాల మే 4: (ప్రజాజ్యోతి)** నేడు సోనాల మండలంలోని ఘన్పూర్ గ్రామానికి చెందిన జాదవ్ సుభాష్ గారి కుమారుడి టీల కార్యక్రమం వారి స్వగ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట స్థానిక సర్పంచ్ మాడవి రామదేవి మరియు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## మహిళలు సైతం అన్ని విభాగాల్లో రాణించాలి

**జీఎం మునిగంటి శ్రీనివాస్**

**శ్రీరాంపూర్ ఏరియాలో మహిళా ఉద్యోగినులకు హెవీ వాహన డ్రైవింగ్ సర్టిఫికెట్ల పంపిణీ**



**మంచిర్యాల, 4,మే (ప్రజా జ్యోతి):**మగవారికి ధీటుగా మహిళా ఉద్యోగులు కూడా సింగరేణి సంస్థలో అన్ని విభాగాల్లో రాణించా లని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హెవీ మోటార్ వెహికి ల్ డ్రైవింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న మహిళా ఉద్యోగినులకు సోమవారం ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లా విభాగంలో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నవ్య, ఎస్ అండ్ పీసీ విభాగంలో ప్రియాంక, సీహెచ్పీ విభాగంలో త్రివేణీలకు జీఎం చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగుల సామర్థ్యాన్ని మరింతగా వినియోగించు కునే ఉద్దేశ్యం తో హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్‌లో ప్రత్యేక శిక్షణ అందించినట్లు జీఎం తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)లో 30 రోజులపాటు ఈ శిక్షణ నిర్వహించబ డిందన్నారు. ఇందులో భారీ వాహనాల నడిపించడం మాత్రమే కాకుండా వాటి నిర్వహణపై నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ అందించబడిందని వివరించారు. సింగరేణి వ్యాప్తంగా ఎంపికైన 13 మందిలో శ్రీరాంపూర్ ఏరియా కు చెందిన ముగ్గురు మహిళలు శిక్షణను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఇతర మహిళా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకుని సంస్థ అందిస్తున్న వృత్తి శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా త్వరలోనే వీరు హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉందని, తద్వారా డంపర్ ఆపరేటర్లు, ఇతర భారీ వాహనాల ఆపరేటర్లుగా సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని జీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటీయూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కె. రాజేందర్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని గోవధశాలలు మూసివేయాల్నిగో అక్రమ రవాణాపై కఠిన చర్యలు కోరుతూ వినతి



**మంచిర్యాల, మే 4 (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న గోవధశాలలను వెంటనే మూసివేయాలని, గో అక్రమ రవాణాను అడ్డుకు నేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ఎన్ని గోవధశాలలు ఉన్నాయి, వాటికి సరైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై పూర్తి స్థాయిలో లెక్కలు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. అనుమతులు లేని గోవధశాలలను వెంటనే మూసివేయాలని, గో అక్రమ రవాణాను నియంత్రించేం దుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాచురల్ ఎనిమల్ ట్రస్ట్ సభ్యులు వేముల హరిప్రసాద్, కర్ణకంటి రవీందర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు నస్పూరి సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలి

**"ప్రజావాణి" లో జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి**



**మంచిర్యాల, 4, మే (ప్రజా జ్యోతి):**రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమ వారం నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాల మేరకు నాయకులు కలెక్టర్‌ను కలిసి జిల్లా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎలాంటి తరుగు లేదా అదనపు షరతులు లేకుండా రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం, కార్పొరేటర్ అబ్దుల్ సత్తార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ సందెల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, నస్పూర్ పట్టణ బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు పెరుమాళ్ల జనార్దన్, రుక్కం తిరుమల్, పడాల శ్రీనివాస్, భీమయ్య, దొమ్మటి అర్జున్ సహా పలువురు హాజరయ్యారు.

## పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థికి సన్మానం



**సోనాల మే 4: ( ప్రజాజ్యోతి )** ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో సోనాల మండలంలోని గుర్రాలతాండ గ్రామానికి చెందిన చౌహాన్ గురుదీప్ సింగ్ 576 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని డి సి సి సెక్రటరీ హరీ సింగ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ, "మారుమూల ప్రాంతం నుండి వచ్చి, సరైన వసతులు లేకపోయినా పట్టుదలతో చదివి ఈ స్థాయి ఫలితాలు సాధించడం ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. విద్యార్థి తండ్రి లఖన్ సింగ్ మాట్లాడుతూ, తన బిడ్డ కష్టపడి చదివి ఈ స్థాయికి రావడం చాలా గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామయి రాము, జుశీగాల బొజన్న, సుదర్శన్ పాల్గొన్నారు.

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం



**మంచిర్యాల ప్రతినిధి మే04(ప్రజాజ్యోతి)**ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు తరలించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు. తడిసిన ధాన్యం నిల్వలో ఉండటం వల్ల నాణ్యత తగ్గే ప్రమాదం ఉన్నందున వెంటనే ఆరబెట్టి మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని రైతులు కూడా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు,నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు వంటి అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతుల వివరాలను సిస్టంలో నమోదు చేసి ఆధార్ ద్వారా ధృవీకరించడంతో పాటు, భూమి విస్తీర్ణం మరియు పంట వివరాలను సరిచూడాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో బొక్కలగుట్ట సర్పంచ్ మాసు శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గత ఆరేళ్లుగా సేవలందించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్



**ఖానాపూర్ మే 4( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం తిమ్మాపూర్ కు చెందిన సీనియర్ న్యాయవాది కల్వకుంట్ల వినోద్ రావు గత ఆరు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పదవి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ కలిసి శాలువతో సత్కరించారు ఖానాపూర్ ప్రాంతం తో పాటు నిర్మల్ జిల్లాలో అపరిశ్రుతంగా పెండింగ్లో ఉన్న పలు కేసులను వెలికి తీసి సాక్షాధారాలనుకోర్టు లొ ప్రవేశపెట్టి ఎంతోమందికి శిక్షలు పడేవిధంగా కృషి సల్పి వివిధ పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులతో మన్ననలు పొందారని నేరం చేసిన వ్యక్తికి ఎప్పటికైనా శిక్షలు తప్పవు అన్న సందేశాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆరు సంవత్సరాల వ్యవధిలో వందలాది కేసుల్ని జిల్లా పోలీసుల న్యాయ అధికారుల జడ్జిల సహాయ సహకారాలు పొంది నిజమైన నేరస్తుల్ని కటకటాలకు పంపి ఇటీవలే పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్నారని అంకం రాజేందర్ అన్నారు నేను తో పాటు రామ్ రెడ్డి ఉన్నారు

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో "పలు కాపు బిడ్డలకు" సన్మానం సన్మానం



**ఖానాపూర్ మే 4( ప్రజా జ్యోతి )**మున్నూరు కాపు సంఘం తిమ్మాపూర్ ఖానాపూర్‌లొ అధ్యక్షులు నిమ్మల రమేష్ ఆధ్వర్యంలో కాపు సంఘ భవనంలో నూతనంగా గెలుపొందిన మున్నూరు కాపు కౌన్సిలర్లు రాజుర సత్యం,గుమ్ముల అశోక్, నిమ్మల రమేష్ లను ను అలాగే ఇటీవల విడుదలైన 10 వ తరగతి ఫలితాలలో అద్భుత విజయాలు సాధించిన మున్నూరు కాపు బిడ్డలు చింతపండు లాస్య, గాండ్ల సాయి శ్లోక, గంగుల మల్లేష్ లను మున్నూరు కాపు సంఘ భవనంలోకుల పెద్ద మనుషులతో కలిసి సోమవారం సన్మానించారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిసి రమేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి రాజేశ్వర్, సంఘ ముఖ్య సలహాదారులు బిసి రాజన్న బక్క శెట్టి లక్ష్మణ్, ఇస్తారి రాములు, కారింగుల రాములు, కడుకుంట్ల నర్సింహులు, లింగాల రాములు, కౌట మహేష్, గోద పురం సందీప్, ఎడ్ల రాజేశ్వర్, గోలి రవి కిరణ్, కూతురు ఆశన్న, ఎడ్ల రాజేందర్, మున్నూరు కాపు యూత్ ప్రెసిడెంట్ చింతపండు రవి విద్యార్థుల తల్లిదండ్రులు గాండ్ల శ్రీనివాస్, చింతపండు శ్రీనివాస్, గంగుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో అవగాహన కార్యక్రమం

**సేంద్రియ సాగు, ఎరువుల వాడకంపై సూచనలు**

**ఫార్మర్ ఐడీ తప్పనిసరి: సర్పంచ్ సంతోష్**



**ఆసిఫాబాద్ మే 4ప్రజా జ్యోతి** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బెండర గ్రామ పంచాయతీ రైతు వేదికలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమేల సర్పంచ్ వద్దురే సంతోష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో భూసార పరీక్షలు చేయించుకోవడం, నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ఎరువులు వాడేటప్పుడు పాటించాల్సిన నియమాలపై రైతులకు వివరించారు. ఏఈఓ అరవింద్ మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలని, దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు నేరుగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమేల ఉప సర్పంచ్ నాగభూషణం, జైత్పూర్ సర్పంచ్ కోలే జ్యోతి-పత్రు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ ఆగని సిమెంట్ రోడ్డు పనులు



**రామకృష్ణాపూర్, మే 4(ప్రజా జ్యోతి):** భగత్‌సింగ్ నగర్ 22వ వార్డులో గుంతలమయంగా మారిన రోడ్ల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు వర్షం కురుస్తున్నప్పటికీ నిరంతరంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మిట్టపెల్లి సరిత స్వయంగా క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్నారు. పనుల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా, నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు అందించారు. ప్రజలకు త్వరగా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో సిబ్బంది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కృషి చేస్తున్నారు. దీంతో వార్డు ప్రజలు త్వరలోనే గుంతల బాధ నుంచి విముక్తి పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ సభ్యులు కొమ్ము శ్రీధర్, కోడిపెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బౌద్ధ మహాసభ స్థాపన దినోత్సవం

**అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ బాట**

**జేత్వాన్ బుద్ధ విహార్‌లో వేడుకలు**



**ఆసిఫాబాద్ మే 4 ప్రజా జ్యోతి** భారతీయ బౌద్ధ మహాసభ 71వ స్థాపన దినోత్సవాన్ని సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ 1955 మే 4న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారతీయ బౌద్ధ మహాసభ అనే సామాజిక సేవ సంస్థను ప్రారంభించారని తెలిపారు. దేశంలో అంటరానితనాన్ని ఎదుర్కొంటున్న పంచములకు గౌరవప్రదమైన జీవితాన్ని ఇవ్వడానికి అంబేడ్కర్ ఆ రోజే తొలి అడుగు వేశారని అన్నారు. ముందుగా బుద్ధుడు, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి ప్రతాప్, నాయకులు ఉప్రే, ప్రకాష్, నూతన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ బాధితులు ఆందోళన చెందవద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 4, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో మున్సిపల్ అభివృద్ధి భాగంగా ప్రజల సౌకర్యార్థం చేపట్టిన రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులు ఆందోళన చెందవద్దని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నిబంధనల ప్రకారం 55 అడుగుల విస్తీర్ణంతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. నష్టపోయిన ఇండ్ల యజమానులు ఆందోళన చెందవద్దని సూచించిన కలెక్టర్, దుకాణాలు కోల్పోయిన బాధితులకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్మించే కమర్షియల్ కాంప్లెక్స్‌లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఇతర ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారికి మున్సిపల్ కార్యాలయం జారీ చేసిన నోటీసులో పేర్కొన్న ధ్రువపత్రాలు సమర్పిస్తే టి.డి.ఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. దశలవారీగా రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, ఈ విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి అత్యవసర సేవలు సులభతరం అవుతాయని ఆయన వివరించారు. సంబంధిత అధికారులు ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ పారదర్శకంగా పనులు నిర్వహించాలని ఆదేశించారు. రహదారి విస్తరణలో ప్రజలు, వ్యాపారస్తులు అధికారులకు సహకరించాలని కోరారు.

# జాతి జనగణనలో ఓబీసీ కాలమ్ లేకపోవడాన్ని ఖండిస్తున్నాము



**మంచిర్యాల, 4,మే (ప్రజా జ్యోతి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన జనగణనలో కుల గణన నిర్వహిస్తున్నప్పటికీ, ఓబీసీలకు సంబంధించిన ప్రత్యేక కాలమ్‌ను చేర్చకపోవడాన్ని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా, వారి స్థితిగతులపై లెక్కలు సేకరిస్తున్న ప్రభుత్వం, బీసీల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమని ఆరోపించారు. గతంలో బీసీ కుల గణన ప్రారంభిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుతం చేపట్టిన జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చకపోవడం బాధాకరమని సంఘం నేతలు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 79 సంవత్సరాలు గడిచినా, బీసీలకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇది బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్లేనని, కేంద్ర ప్రభుత్వ వైఖరి బీసీలకు అవమానకరమని అన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమిలోని ఇతర ప్రాంతీయ, జాతీయ పార్టీలు కూడా ఈ అంశంపై స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తి, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రతి పక్షాలను డిమాండ్ చేశారు. జనగణన పట్టికలో ఇప్పటికే 34 కాలమ్స్ ఉండగా, కేవలం ఓబీసీ కోసం ఒక అదనపు కాలమ్ చేర్చడం పెద్ద విషయం కాదని, అయిన ప్పటికీ ప్రభుత్వం వెనుకడుగు వేయడం ఆశ్చర్యకరమని అన్నారు. దేశంలో సుమారు 80 కోట్ల బీసీల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఓబీసీ కాలమ్‌ను జనగణనలో చేర్చాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రామగిరి రాజన్న చారి, అశోక్ వేముల తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో అభివృద్ధిపై బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ ఘాటు కౌంటర్

"ప్రజల కోసం జరుగుతున్న పనులు ఓర్వలేక అసత్య ప్రచారం... ఇక ఆపాలి"

**మంచిర్యాల/చెన్నూర్, 4, మే ( ప్రజా జ్యోతి ):**చెన్నూర్ మున్సిపల్ పట్టణం లో జరుగుతున్న శరవేగ అభివృద్ధిని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అనవసర విమర్శలకు దిగుతున్నారని చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్న సూర్యనారా యణతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండి పడ్డారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో అన్ని రంగాలలో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.పట్టణం లోని ప్రతి వార్డులో గల్లీలకు సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రారంభమై, ఇప్పటికే కొన్ని వార్డుల్లో పనులు పూర్తయ్యా యని తెలిపారు. ప్రతి వార్డులో సోలార్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతతో కూడిన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా చెన్నూరులో త్వరలోనే 100 పడకల ఆధునిక ఆసుపత్రి ప్రారంభం కానుందని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అంబేద్కర్ చౌక్ నుండి కోటపల్లి బస్ స్టాప్ రావిచెట్టు వరకు 60 అడుగుల రహదారి విస్తరణ పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ పనులకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ దుకాణా లను తామే తొలగించుకుంటూ సహకరిస్తున్నారన్నారు. అయితే ఈ అభివృద్ధిని చూసి తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు వ్యాపారస్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నా రని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సూచనల మేరకు కొందరు నాయకులు రహదారి వెంట తిరుగుతూ వ్యాపారస్తులతో తప్పుదారి పట్టించేలా మాట్లాడు తున్నారని విమర్శించారు. కానీ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటంతో వారికి ఏమి చెప్పాలో తెలియక వెనుదిరుగు తున్నారని తెలిపారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు బాల్క సుమన్ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తన క్యాంప్ కార్యాలయం ముందు ఉన్న చిన్న వ్యాపారస్తుల దుకాణాలను కూల్చివేసిన ఘటనను గుర్తు చేశారు. 2019 ఎన్నికల సమయంలో అంబేద్కర్ విగ్రహం నుంచి చెరువు కట్ట కనిపించేలా చేస్తామని చెప్పిన ఆయన, అప్పుడు రహదారి విస్తరణ ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. అప్పట్లో వ్యాపారస్తుల ఒత్తిడికి లోనై ఆ కార్యక్రమాన్ని నిలిపి వేశారని అప్పటి దినపత్రికల్లో వార్తలు వచ్చాయని తెలిపారు.మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూలా



రాజిరెడ్డి పై కూడా తీవ్ర ఆరోపణలు చేశారు. నోటీసులు ఇవ్వలేదని విమర్శిస్తున్న ఆయన, మహంకాళి వాడలో రైతుల ఇళ్లను ఏ అనుమతు లతో కూల్చివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. "మీకు ఒక న్యాయం, ప్రజలకు మరో న్యాయం ఉండాలా?" అని ప్రశ్నించారు.ప్రభుత్వ స్థలాలపై ఆక్రమణలకు ప్రోత్సహిస్తూ, విద్యుత్ సిబ్బందిపై దాడులకు పాల్పడిన ఘటనలపై కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి రాజకీయా లు తమ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి అవసరం లేదని స్పష్టం చేశారు.రోడ్డు విస్తరణకు ముందు వ్యాపారస్తులతో మూడు దఫాలు చర్చలు జరిపి, ప్రతి ఒక్కరికీ నోటీసులు ఇచ్చిన తర్వాతే పనులు ప్రారంభించా మని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి మండలాలు మరియు పట్టణ ప్రజల కోరిక మేరకే ఈ నిర్ణయం తీసుకు న్నామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు తిరుగులేదని స్పష్టం చేశారు."కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని తనంతో విమర్శలు చేయడం మానుకోవాలి. అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు" అని చెన్న సూర్యనారాయణ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయకపు వినయ్ కుమార్, కౌన్సిలర్లు అంబటి శంకర్, పెంద్యాల సాగర్, అజ్జు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్, పెద్దింటి శ్రీనివాస్, బొడ్డు రాకేష్, సుశీల్ కుమార్, అన్వర్, తనుగుల సతీష్, పాతర్ల నాగరాజు, దాసరి కమలాకర్, శుద్దనపెల్లి సుశీల్ కుమార్, చెన్న వెంకటేశ్వర్, పెంద్యాల శ్రీకాంత్, లింగంపల్లి మహేష్, షాజీర్ బాయ్, ఇబ్రహీం షరీఫ్, సలీం, సుల్తాన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# అయిదుకు నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ హవా

**ఆసిఫాబాద్‌లో కాషాయ శ్రేణుల సంబరాలు**

**అంబేద్కర్ చౌక్‌లో బాణసంచా, మిఠాయిల పంపిణీ**

**ఆసిఫాబాద్, మే 4 ప్రజా జ్యోతి** అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో నాలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.బీజేపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు బీజేపీపై నమ్మకం ఉంచారని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున్ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడాటి విజయ్, పీఏసీ రాష్ట్ర సభ్యుడు కాంద్రే విశాల్, ఆకుల సంతోష్, ఈదురవాడ




గణేష్, గురుకుల సర్పంచ్ పెంకర్తి లక్ష్మణ్, సంగీత మురళీధర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ భద్రత మీ చేతుల్లోనే

## జాగ్రత్తే ప్రాణ రక్షణ: ఎస్ఈ ఉత్తమ్ జాడే

వారోత్సవాల్లో విస్తృత ప్రచారం



**ఆసిఫాబాద్, మే 4**ఆసిఫాబాద్ విద్యుత్ భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఎస్ఈ ఉత్తమ్ జాడే పిలుపుని చ్చారు. జీరో ప్రమాదాల లక్ష్యంతో మే 1 నుంచి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు, కరపత్రాలతో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

**ముఖ్య సూచనలు:** తడిసిన విద్యుత్ స్తంభాలు, స్విచ్ బోర్డులు తాకవద్దని, తెగిపోయిన తీగలను చూస్తే వెంటనే శాఖకు తెలపాలని సూచించారు. బట్టలు ఆరేయడానికి ప్లాస్టిక్ దండేలే వాడాలని, రేకులు, గేట్లకు వైర్లు తగలకుండా చూడాలని తెలిపారు.

**రైతులకు:** మోటార్లు, పైపులు తడిగా ఉన్నప్పుడు తాకవద్దని, సరైన ఎర్తింగ్ లేని మోటార్లు ప్రమాదకరమని హెచ్చరించారు. ఐఎస్ఐ మార్క్ గల పరికరాలే వాడాలని, కరెంట్ పనులను ఎలక్ట్రీషియన్‌తోనే చేయించాలని సూచించారు.పశువులను ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు పంపవద్దని, కరెంట్ ఫెన్సింగ్ నేరమని, తీగల కింద టెంట్లు, జెండా గద్దెలు కట్టవద్దని హెచ్చరించారు. షాక్ తగిలితే ఎండిన కర్రతో వేరు చేయాలని, సమస్యలకు 1912 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని కోరారు

## డీఎఫ్ఓగా సీహెచ్. బాలమణి బాధ్యతల స్వీకరణ

అటవీ సంరక్షణ, హరితవనం అభివృద్ధే లక్ష్యం

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానన్న ఐఎఫ్ఎస్ అధికారిణి



**ఆసిఫాబాద్, మే 4**(ప్రజా జ్యోతి) కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ)గా ఐఎఫ్ఎస్ అధికారిణి శ్రీమతి సీహెచ్. బాలమణి సోమవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించా రు. జిల్లా అటవీ శాఖ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో అధికారుల సమక్షంలో ఆమె బాధ్యతల పత్రాలపై సంతకం చేశారు.ఈ సందర్భంగా డీఎఫ్ఓ బాలమణి మాట్లాడుతూ జిల్లాలో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున అడవుల సంరక్షణ తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. అటవీ సంరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అటవీ శాఖ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

**సమగ్ర ప్రణాళికతో ముందుకు:** జిల్లా వ్యాప్తంగా ఉన్న అటవీ సంపదను కాపాడేందుకు, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసి మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులు, స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకుంటూ అటవీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు.అడవుల్లో మంటలు చెలరేగకుండా ముందస్తు చర్యలు, వన్యప్రాణుల సంరక్షణ, మానవ-వన్యప్రాణి సంఘర్షణ నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాఖలోని సిబ్బందితో కలిసి జట్టుగా పనిచేస్తూ జిల్లాను హరిత జిల్లాగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని డీఎఫ్ఓ బాలమణి పేర్కొన్నారు

# మంచిర్యాలలో పెద్ద ఎత్తున దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

## ఇద్దరు నిందితుల అరెస్ట్

### 7.8 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు స్వాధీనం



**మంచిర్యాల, 4,మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల పట్టణంలో సంచలనం సృష్టించిన భారీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ లు సోమవారం వివరాలను తెలిపారు.అరెస్ట్ చేసిన నిందితులు ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల (26), రెడ్డిమల్ల ఆకాష్ (28)గా గుర్తించారు. వీరు చంద్రపూర్ ప్రాంతానికి చెందిన వారని పెద్దపల్లి స్వగ్రామంగా పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 311 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు ఒక కిలో వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విచారణ లో భాగంగా నిందితులు దొంగిలించిన బంగారంలో కొంత భాగాన్ని చంద్రపూర్ లోని ముత్తూట్ ఫిన్‌కార్ప్‌లో తనఖా పెట్టి రూ.6 లక్షల 76 వేల ని తెలిపారు. అదనంగా దొంగిలించిన రూ.1 లక్ష 50 వేల నగదుతో కలిసి మొత్తం డబ్బును జల్సాలు, బెట్టింగ్‌లకు ఖర్చు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడు ముదం నాగయ్య (64), సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, గౌతమేశ్వర కాలనీలో నివసిస్తున్నారు. ఈయన ఏప్రిల్ 22న స్వగ్రామానికి వెళ్లి, 23న తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి బీరువా లాకర్లు తెరిచి బంగారం, వెండి, నగదు దొంగిలించబడినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు అనంతరం డీసీపీ, ఏసీపీ మార్గదర్శకత్వంలో ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, క్లూస్ టీమ్, సీసీఎస్ టీమ్ సహకారంతో సాంకేతిక పద్ధతులను ఉపయోగించి మంచిర్యాల బస్‌స్టాండ్ వద్ద అనుమా నాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితులపై చంద్రపూర్, నాగపూర్ ప్రాంతాల్లో 12కు పైగా కేసులు ఉన్నట్లు బయటపడింది. మహారాష్ట్ర లో పోలీసులు త్వరగా పట్టుకుంటారని భావించి తెలంగాణలో దొంగతనాలు చేయాలని నిర్ణయించు కున్నట్లు వారు ఒప్పుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు సూచనలు చేశారు.వేసవి సెలవుల్లో స్వగ్రామాలకు లేదా పర్యటనలకు వెళ్లే సమయంలో విలువైన ఆభరణాలు, నగదు ఇంట్లో వదిలిపెట్టకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని పోలీసులు సూచించారు. అలాగే ఇంటి భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం ఎంతో సంతోషకరం

## బెల్లంపల్లి పట్టణం ఐబి చౌరస్తాలో బిజెపి శ్రేణులు సంబరాలు



**మంచిర్యాల, మే 4 (ప్రజా జ్యోతి):**మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఎంతో సంతోషకరమని బిజెపి నాయకులు తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఐబి చౌరస్తాలో సోమవారం రాత్రి బిజెపి శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాసు లు పేల్చి, స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవాన్ని జరుపు కున్నా రు.ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో జరిగింది. అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో సాధించిన విజయాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పటాసులు కాల్చి, మిఠాయి లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమరాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, సీనియర్ నాయకులు కొయ్యల ఏ మాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాల నకు ఆకర్షితులై ఆ రాష్ట్రాల ప్రజలు బిజెపికి ఘన విజయం అందించారన్నారు. ఈ విజయం పార్టీకి మరింత ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు.అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగు తోందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో సమాధానం చెబుతారని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు మద్దర్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్లుల సంగీత, కళ్ళపల్లి నవీన్, పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, పట్టణ కార్యదర్శి గుడిసెల రాజశేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, పట్టణ కార్యవర్గ సభ్యులు రాములు, నిట్ట అరుణ, సుందరి లక్ష్మీనారాయణ, సుఖ మల్లేష్, బాగ్ మోహన్, ఎర్రోజు శ్రీనివాస్, గౌస్, షేక్ బాబా తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా తిరుపతి

**సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: సూచన**




ఆసిఫాబాద్, మే 4 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్‌గా తిరుపతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు కమిషనర్‌గా ఉన్న గజానంద్ భీంగల్ బదిలీపై వెళ్లడంతో ప్రభుత్వం తిరుపతిని ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

## ఐదు రాష్ట్రాల ఫలితాల్లో బీజేపీ దూకుడు

**మూడు రాష్ట్రాల్లో అధికార పతాకం**

**మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణుల ఘన సంబరాలు**



**మంచిర్యాల, మే 4 (ప్రజా జ్యోతి):**ఈరోజు వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించి అధికార పతాకం ఎగరవేసిందని బీజేపీ గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమీరిశెట్టి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రజలు ఎన్నో సంవత్సరాలు గా ఎదుర్కొన్న అణచివేత లకు ముగింపు పలుకుతూ బీజేపీ విజయం సాధించడం చారిత్రాత్మకమన్నారు.బెంగాల్‌లో పార్టీ విజయానికి అక్కడి బీజేపీ కార్యకర్తలు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎదుర్కొన్న కష్టాలు, చిత్రహింసలు కారణమని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ స్థాపకుల్లో ఒకరైన శ్యామ ప్రసాద్ ముఖర్జీ జన్మించిన నేల అయిన బెంగాల్‌లో మొదటిసారిగా బీజేపీ అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం గర్వకారణమ న్నారు.గత ప్రభుత్వాలు స్థానిక ప్రజల కంటే విదేశీయులకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలను నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. ఈ ఎన్నికల ఫలితాలు ఆ ప్రభుత్వాల అరాచకాలకు ప్రజలు ఇచ్చిన తగిన సమాధానమని అన్నారు.ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయాలని, కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని పార్టీ కార్యకర్తలు సంకల్పబద్ధంగా ఉన్నారని తెలిపారు. బెంగాల్‌లో హిందూ సోదర సోదరీమణులు తమ ప్రాణాలను త్యాగం చేసి అరాచక ప్రభుత్వాలకు ఎదురొడ్డి పోరాడి సాధించిన ఈ విజయం వారి త్యాగాలకు అంకితం అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అటవీ శాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బాలమణి



**మే 4, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ)గా సిహెచ్. బాలమణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ బాలమణి మాట్లాడుతూ, అటవీ సంరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాల తోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. అదే విధంగా అటవీ శాఖ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా అటవీ సంపదను కాపాడేందుకు అభివృద్ధి చేసేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పశువులను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న ఎస్.ఐ




జన్నారం మండలంలోనో ఇంధనపెల్లి అటవీశాఖ చెక్పోస్ట్ వద్ద సోమవారం రాత్రి ఎస్.ఐ ఉదయ్ కిరణ్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా జన్నారం నుండి నిర్మల్ వైపు ఒకటి,జైనూర్ నుండి కరీంనగర్ కు రెండు మొత్తం మూడు వాహనాల్లో పరిమితికి మించి ఎడ్లను తరలిస్తుండడంతో అట్టి వాహనాలను ఎస్.ఐ ఉదయ్ కిరణ్ పట్టుకొని వారిపై అనిమల్ కృయాలిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ పశువులను అక్రమంగా తరలించిన గానీ, పరిమితి మించి వాహనాలలో పశువులను తరలించిన గానీ అట్టి వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయబడును హెచ్చరించారు.

## అక్రమ పశువుల రవాణాపై కట్టుదిట్టం

**11 చెక్‌పోస్టులతో 24 గంటల నిఘా: ఎస్పీ**



**ఆసిఫాబాద్, మే 4 ప్రజా జ్యోతి** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధను అరికట్టేందుకు 11 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల నిఘా పెట్టినట్లు ఎస్పీ నితికా పంత్ తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా పశువుల రవాణా చేయరాదని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణా సమాచారం ఉంటే 8712670557 నంబర్‌కు తెలపాలని సూచించారు.

## ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బియ్యం నిర్ణీత గడువులోగా అందించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్ మే 4, ప్రజా జ్యోతి** 2025 ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బియ్యంను నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి 2025 ఖరీఫ్ సి ఎం ఆర్ బియ్యం, వరి ధాన్యం దిగుమతి పై రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి అందించాలని తెలిపారు. 2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందని, అర్హత గల బాయిల్డ్ రైస్ మిల్లర్లు, రా రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా సర్దుబాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, అధికారులు, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్: కె. హరిత**



**మే: 04 , సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళా గోడ ప్రతులను అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, యం. డెవిడ్,తో కలిసి కలెక్టర్ హరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించే జాబ్ మేళాను జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రముఖ కంపెనీలలో పని చేయుటకు ఉపాధి కల్పించడానికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖ అధికారి అశ్ఫక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సౌలభ్యం కోసం కొనుగోలు కేంద్రాల విస్తరణ

**మంచిర్యాలలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి**



**మంచిర్యాల, 4 మే (ప్రజా జ్యోతి):** రైతుల సౌలభ్యం దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను విస్తరించిందని మంచిర్యాల డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం కత్తెరసాల గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో ఒక్క కొనుగోలు కేంద్రం మాత్రమే ఉండేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక కేంద్రాన్ని మూడు కేంద్రాలుగా విస్తరించినట్లు తెలిపారు. రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకునే విధంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఒక్క కేంద్రానికి ఒక లారీ వచ్చినా, ఆ కేంద్ర పరిధిలో ఉన్న వడ్లతో పాటు స్థానిక రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను కూడా కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. వర్షాల కారణంగా తడిసిన వడ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి పంటకు సరైన ధర కల్పించి, ప్రతి గింజను కొనుగోలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ అశోక్

**ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయండి: ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్, మే 4 (ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితికా పంత్‌ను ఆసిఫాబాద్ సబ్‌డివిజన్ నూతన డీఎస్పీ బి. అశోక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ నితికా పంత్ నూతన డీఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు. విధుల నిర్వహణలో నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా సేవలు అందించాలని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆటలతో.. ఆహ్లాదం ఆరోగ్యం

-విద్యార్థులకి వేసవి శిక్షణ శిబిరం

ఎంతో ఉపయోగకరం

-విద్యార్థులు సెల్ ఫోను ను విద్యా విషయాలకు ఉపయోగించాలి

-ఆన్లైన్ ఆటలు ఆప్ లకు దూరంగా ఉండాలి

-ఆటలతో శారీరక మానసిక దృఢత్వం

-బోథ్ సిఐ డి గురుస్వామి ఎస్సై పురుషోత్తం




**బోథ్, మే 4 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవతో జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. బోథ్ మండల కేంద్రములో పోలీస్ స్టేషన్ లో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని బోథ్ సీఐ గురు స్వామి , బోథ్ ఎస్సై పురుషోత్తం ప్రారంభించారు. సీఐ గురు స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు,అలాగే ఆటలతో శారీర కంగా దృఢంగా అవుతాము అని అలాగే యోగ నిత్య జీవితము లో భాగం అవ్వాలి అని యోగ చేయడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పొందుతుందని, కరాటే వల్ల మనల్ని మనం రక్షించుకోవచ్చు అని తెలిపారు.మే 4 నుండి మే 30 వరకు యోగ,కరాటే, ఇండోర్ గేమ్స్ సాగుతాయి అని తెలిపారు. బోథ్ ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ పిల్లలు చరవాణి అలవాటు పడుతున్నారు ఇలాంటి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులు పాల్గొంటే వారిలో మార్పు వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూవ్ రమేష్ రెడ్డి,యోగ శిక్షకురాలు మునిగేల యోగిత,కరాటే శిక్షకుడు రాజ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్, ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్‌గా నూత నంగా బాధ్యతలు స్వీకరించి న బోరంచు శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్,కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతులకు అందించే సేవలు, మార్కెట్ యార్డు సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సంక్షేమా నికి కృషి చేస్తామని చైర్మన్ శ్రీ కాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు న వీన్ రెడ్డి, ప్రభాకర్, ఉప్కెం గ ణేష్, రావుల సోమన్న యాద వ్, ముదెల పోషెట్టి, తాటి అ శోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి ధాన్యము కొనుగోలు చేపట్టాలి

పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ లో:

అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, వివిధ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హరిత:






**మే 4, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హరిత అనంతరం జిల్లా కలెక్టర్ కె హరిత అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యము కొనుగోలు చేపట్టాలని పౌరసరఫర శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్ లకు అదనపు కలెక్టర్లకు, పౌర సరఫర శాఖ అధికారు లకు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, వాకటి శ్రీహరి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాస ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఎల్లంబర్తి తో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రంలో మైచర్ యంత్రం, ఆటో మేటిక్ ప్యాడి క్లేనర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 100 చొప్పున టార్పలిన్ కవరు అందించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హమాలీల కొరత, వాహనాల కొరత లేకుండా స్థానికంగా వున్నా హమాలిలను ,వాహానాలను సర్దు బాటు చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చర్యలు తిసుకుంటామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం జరుగకూడదన్నారు. సమన్వయంతో పని చేసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు పూర్తీ చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించాకుదన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, జిల్లా రవాణశాఖ అధికారి రాంచందర్, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని

గ్రామస్తులు,యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించిన ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షులు గుర్లే శ్రీనివాస్







**మే 4, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో బారేగూడ మెయిన్ రోడ్ జ్యోతిరావ్ పూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహాల సమీపంలో శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యం లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం గ్రామస్థులతో యూత్ సభ్యులతో కలిసి యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ యూత్ ప్రధానకార్యదర్శి తూమోజు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవిలో వాహనదారులకు బాటసారుల దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యమని తెలిపారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు బాటసారుల సౌకర్యార్థం వేసవి తాపాన్ని తట్టు కోవడానికి సామాన్యులు బాటసారులకు స్వచ్ఛ మైన మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాహన దారులకు బాట సారులకు దాహార్తిని తీర్చేందుకు బారెగుడా గ్రామ మెయిన్ రోడ్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహాల సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రతి రోజూ చల్లటి నీరు అందిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ యూత్ ముఖ్య సలహాదారులు ఎద్దు ప్రకాశ్ కార్యదర్శి మోర్లే రవి గ్రామ పెద్దలు మోర్లే రామయ్య గ్రామస్తులు శ్రీనివాస్ మధుకర్ యూత్ సభ్యులు మోహన్ సాయి తిరుపతి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# గృహ వినియోగ దారులు, రైతులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి

## విద్యుత్ భద్రత మీ చేతుల్లోనే,ప్రాణ రక్షణ జాగ్రత్త

## విద్యుత్ భద్రత వారోత్సవా కార్యక్రమంలో ఎస్ఈ ఉత్తమ్ జాడే వెల్లడి:



**మే 4, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:**గృహ వినియోగదారులు ముఖ్యంగా రైతులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే స్పష్టం చేశారు. జీరో ప్రమాదాలే లక్ష్యంగా పెట్టుకుని మే 1 నుండి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా విద్యుత్ భద్రతా వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్కిల్ పరిధిలో అధికారులు, సిబ్బంది వాల్ పోస్టర్స్ , కర పత్రాలు పంపిణీ చేస్తూ గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతు న్నామని పేర్కొన్నారు.విద్యుత్ ప్రమాదాల నివారణ పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ పిలుపునిచ్చారు. ప్రతి వినియోగదారులు తప్పక పాటించాల్సిన భద్రతా సూచనలు ఈ క్రిందివిధంగావివరించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు, సపోర్టు వైర్లు, స్విచ్ బోర్డులు, పరికరాలను తాకరాదని అన్నారు. తెగిపోయిన, వేలాడు తున్న లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో తాక వద్దని అన్నారు. వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.బట్టలు ఆరవేసే జి.ఐ. దండేలపై విద్యుత్ వైర్లు దాటితే షాక్ ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్లాస్టిక్ దండే లను మాత్రమే ఉపయోగించా లని అన్నారు. ఇంటి ముందు ఉన్న రేకులు, మెటల్ షీట్లు, గేట్లు మొదలైన వాటికి విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉన్నందున వైర్లు వాటిని తాకకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రైతు సోదరులు జాగ్రత వ్యవసాయ మోటార్లు, ఫుట్ వాల్వులు, పైపులు తడిగా ఉన్నప్పుడు తాకరాదు.పంపుసెట్లు, స్టార్టర్లు తప్పనిసరిగా సరైన ఎర్తింగ్‌తో ఉండాలి.ఎర్తింగ్ లేని మోటార్లు, జి.ఐ పైపులు, ఫుట్ వాల్వులు అత్యంత ప్రమాదకరం అని అన్నారు. విద్యుత్ పనులను స్వయంగా చేయకుండా అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ ద్వారా మాత్రమే చేయిం చాలని సూచించారు. వ్యవసాయ మోటార్లకు జాయింట్లు లేని నాణ్యమైన సర్వీస్ వైర్లు మాత్రమే వినియోగిం చలని అన్నారు.ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ తప్పనిసరిగా ఉండాలి. ఐఎస్ఐ మార్క్ గల నాణ్యమైన ప్లగ్గులు, స్విచ్ లు,ఛార్జర్లు మాత్రమే ఉపయోగించాలి.సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతు లతో మాట్లాడవద్దని అన్నారు. ముందుగా ఛార్జింగ్ ఆఫ్ చేయాలని అన్నారు పశు వులను మేతకు తీసుకువెళ్తు న్నప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లనీయకూడదని సూచించారు. కాపరులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారిం చాలని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, రిపేర్లు ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దని అన్నారు.ఏబి స్విచ్‌లు ఆపరేట్ చేయడం నిషేధం అన్నారు. కాలిన తీగలను స్వయంగా సరి చేయవద్ద ని సూచించారు. ఎవరికైనా కరెంట్ షాక్ తగిలితే వెంటనే చేతు లతో తాకవద్దు ఎండిన కర్ర లేదా ప్లాస్టిక్ వంటి విద్యుత్ ప్రసారం కాని వస్తువుతో వేరు చేయాలని అన్నారు.ఇనుప కూలర్లు ఆన్ లో ఉండగానే నీళ్లు పొయ్యవద్దని అన్నారు. ప్లాస్టిక్ కూలర్లు వాడటం ఉత్తమమని తెలిపారు. తీగల క్రింద, టెంట్ లు , జెండా గద్దెలు కట్టరాదు. లైన్ల మధ్య ల నుంచి ఇనుప నిచ్చెనలు తీసుకు వెళ్ళేటపుడు జాగ్రత్త వహించాలి. దేవుళ్ళ విగ్రహాలు తీసుకు వెళ్ళేటప్పుడు లైన్ లకు తాకనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు .కరెంట్ వైర్లతో చేపలు పట్టరాదు. పంట పొలాలను అడవి పందుల బారి నుండి రక్షించడానికి కరెంట్ ఫెన్సింగ్ పెట్టరాదు ఇది చట్ట రీత్యా నేరం. నాసిరకం వైరింగ్, నాణ్యతలేని పరికరాలు, ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఈ తెలిపారు. అందువల్ల ప్రతి వినియోగదారు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఐఎస్ఐ మార్క్ గల పరికరాలను ఉపయోగించాలని ఈ సందర్భంగా కోరారు.ప్రతి ఒక్కరూ ఈ భద్రతా సూచనలు పాటించాలని విద్యుత్ అధికారుల సేవలు పొందాలని కోరారు. ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 టోల్ ఫ్రీ నంబర్ లో సంప్రదించాలని చెప్పారు.

## అధైర్యపడకండి అండగా ఉంటాము

-కన్నుగట్ట అగ్నిప్రమాద బాధిత రైతులకు కల్వకుంట్ల కవిత భరోసా

-బాధిత రైతులతో ఫోన్ లో మాట్లాడిన తెలంగాణ రక్షణ సేన అధినేత

-పూర్తి స్థాయిలో నష్టపరిహారం వచ్చే వరకు తోడుగా ఉంటామని భరోసా



**బోథ్, మే 4 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో ఆదివారం షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించి జొన్న మొక్కజొన్న పంటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రక్షక సేన పార్టీ నాయకురాలు రాథోడ్ మౌనిక సోమవారం బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విషయాన్ని కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలిపారు. అలాగే నష్టపోయిన రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలిపినట్లుగా పేర్కొన్నారు. అంతేకాకుండా కల్వకుంట్ల కవిత బాధితులతో ఫోన్లో మాట్లాడినట్లుగా తెలిపారు. బాధితులకు అధైర్యపడవద్దని అండగా అన్నివేళలా ఉంటామని ప్రభుత్వంపై ఆదుకునేలా ఒత్తిడి తీసుకొస్తామని బాధితులకు ఆమె ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని తెలిపారు.

## ఆర్ ఎంపీ డాక్టర్ కి ఆరు నెల ల జైలు శిక్ష పదివేలు జరిమా నా

బాలుడికి వైద్యం వికటించడం తో రెండు కాళ్లకు ఇన్ఫెక్షన్

బాధితుడి ఫిర్యాదుతో బేల పోలీస్ స్టేషన్లో కేసు

శిక్ష విధించిన రెండవ అదనపు జ్యూడిషియల్ న్యాయ మూర్తి చింతల దివ్యవాణి

వివరాలను వెల్లడించిన జైన థ్ సీఐ జి శ్రావణ్

**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** తలపొక్కుల్వార్ లక్ష్మణ్ ఏ లచ్చన్న (వయసు 56), వృత్తి: ఆర్ఎంపీ డాక్టర్, బేళా నివాసి కి. ఆరు నెలల జైలు శిక్షతో పా టు పదివేల రూపాయలు జరి మానా విధించినట్లు జైనథ్ సి ఐ జి శ్రావణ్ తెలిపారు. ఆది లాబాద్ లోని వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజి స్ట్రేట్–కమ్ –జూనియర్ సివిల్ న్యాయమూర్తి చింతల దివ్య వాణి, క్రైమ్ నెం. 80/2 010, సీసీ నెం. 570/2017 కేసులో తీర్పు వెలువరించారు. ఈ కే సులో నిందితుడు తల పొక్కు ల్వార్ లక్ష్మణ్ అలియాస్ ల చ్చన్న (వయసు 56), వృత్తి: ఆర్ఎంపీ డాక్టర్, బేళా నివా సి,గత 2016 సంవత్సరంలో మనియార్పూర్ గ్రామానికి చెందిన 8 ఏళ్ల బాలునికి వైద్యం పేరుతో చికిత్స చేసి రెండు కాళు ఇన్ఫెక్షన్ కి గురి కావడానికి కారణం కాగా ఇతనిపై బాధిత కుటుంబ సభ్యులు బేలా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో బేల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన ఎస్ఐ కె నరేష్ విచారణ చేప ట్టి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా, అదనపు పబ్లిక్ ప్రా సిక్యూటర్ షహీన్ సుల్తానా వాదనలు వినిపించారు. వా దనలు విన్న న్యాయమూర్తి నే రస్తునికి ఆరు నెలల జైలు, ప దివేల రూపాయల జరిమానా శిక్షను ఖరారు చేస్తూ తీర్పును వెరివరించా రని జైనథ్ సిఐ జి. శ్రావణ్ తెలిపారు. కేసుద ర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కన బరిచిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్ర త్యేకంగా అభినందించారు.

## రైతులు సమతుల్య ఎరువు లను వాడుతూ నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** రైతులు సమతుల్య ఎరువు లను వాడుతూ నేల ఆరోగ్యం పరిరక్షించుకోవాలని కృషి వి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కో రారు. రైతు ముంగిట్లో శాస్త్రవే త్తలు కార్యక్రమం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వ్యవసాయ వారోత్సవాలు కార్యక్రమంలో మొదటి రోజు భాగంగా ఆడ గ్రామం జైనథ్ మండలం లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు డాక్టర్ మునిగేల ర ఘువీర్, డాక్టర్ ఎం. సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు యూరియా వాడకాన్ని తగ్గించాలని, రసా యన ఎరువులను, క్రిమి సంహారక మందులను మోతాదు కు మించి వాడకూడదని, సేంద్రియ సేంద్రీయ పద్ధతిలో వీలై నంతవరకు సాగు చేసుకోవాలని, నేల సారాన్ని పెంపొందిం చుకోవాలని, పంట మార్పిడి పద్ధతి పాటించాలని, అవగా హన కల్పించారు. రైతులు మార్కెట్ అనుగుణంగా పంటలు వేసుకోవా లని, పెట్టుబడి ఖర్చు తగ్గించుకుంటూ అధిక దిగుబడి, నికర ఆదాయం పొందాలని సూచించారు. మట్టి పరీక్షల ప్రాముఖ్యత మట్టి నమూనా సేకరించే విధానం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న రైతు గంభీర్ పొలంలో మట్టిన మూనా సేకరించే విధానం గురించి రైతు సోదరులకు వ్యవ సాయ క్షేత్రంలో చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూజ, వ్యవసాయ విస్తరణ అధికారి మల్లేష్, గ్రామ రైతులు పాల్గొ న్నారు.

## ప్రతి ఒక్కరు వాహన నియమ నిబంధనలు పాటించాలి

**జిల్లావ్యాప్తంగా గత రాత్రి స్పెషల్ డ్రైవ్**
**6 నుండి 10 గంటల వరకు కొనసాగిన డ్రైవ్**
**డ్రంక్ అండ్ డ్రైవ్ వితౌట్ నెంబర్ ప్లేట్ స్పెషల్ డ్రైవ్**
**జిల్లా వ్యాప్తంగా 79 డ్రంక్ అం డ్ డ్రైవ్, 61 వితౌట్ నెంబర్ ప్లేట్ కేసులు నమోదు**
**20 పోలీస్ స్టేషన్ లపరిధిలో కొనసాగిన డ్రైవ్ 1558 వాహనాల తనిఖీ అర్ధరాత్రి అనుమానాస్పదంగా అనవసరంగా తిరిగిన 200 మంది వేలిముద్రల తనిఖీలు**
**9 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 4, (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా గత రాత్రి సాయంత్రం 6 గంటల నుండి రా త్రి 10 గంటల వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అం డ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ఆదేశాల మేరకు "ప్రత్యేక డ్రైవ్" నిర్వ హించారు. ఈ డ్రైవ్‌లో పట్టణ పోలీసులు పోలీస్, ట్రాఫిక్ పో లీసులు, రిజర్వ్ సిబ్బంది స మన్వయంతో విస్తృతంగా త నిఖీలు చేపట్టారు. ఈ సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 1558 వాహనాలను తని ఖీ చేయగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన 79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 61 నంబర్ ప్లేట్ లేని వాహనాల కేసులు నమోదు చేశారు. 9 మైనర్ డ్రైవింగ్ కేసులు కూడా నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈడ్రైవ్ కొనసా గింది. రాత్రి సమయంలో అను మానాస్ప దంగా అనవసరంగా తిరుగుతున్న సుమారు 200 మంది వ్యక్తుల వేలిముద్రలను తనిఖీ చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలకు తప్పనిసరిగా సరైన నంబర్ ప్లేట్లు ఉండేలా చూసు కోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఇటువంటి ప్రత్యేక డ్రై వ్‌లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ప్ర మాదాల నివారణకు రాష్ట్ర పోలీసు శాఖ తరపున విస్తృ తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇలాంటి ఆకస్మిక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా ఇలాంటి తనిఖీలు చేయడం ప్రమాదాలను నివారించ డం జరుగుతుందని తెలిపారు.

## ఐట్ల సుదర్శన్ కు సన్మానం



**లక్ష్మణ చాంద, మే 4 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని చామనపల్లి గ్రామానికి చెందిన ఐట్ల సుదర్శన్ కు ఇటీవల తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సోషల్ పొలిటికల్ సర్వీస్ రంగంపై డాక్టరేట్ పట్టాను అందుకున్న సందర్భంగా సోమవారం రోజున స్థానిక రైతు వేదికలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, చింతల్ చాంద గ్రామ సర్పంచ్ ఓడ్నాల వెంకట్, ఏవో నాగరాజు, ఏఈఓ పవిత్ర, సాగర్ రెడ్డి, రమణ, రామ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 4, ( ప్రజాజ్యోతి ).** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందిస్తూ ధాన్యం వర్షాల వల్ల దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ధాన్యపు సంచుల నిల్వ కోసం తగిన స్థలాలను ముందుగానే గుర్తించాలని, తూకం పూర్తయిన ధాన్యపు సంచులను వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్ ప్రొజెనీ మ్యాపింగ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మ్యాపింగ్ పురోగతిని



పరిశీలించిన కలెక్టర్, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. బీఎల్వోలు మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. సూపర్వైజర్లు, తహసీల్దార్లు మ్యాపింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, స్థానిక అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు.అనంతరం జనగణన ప్రక్రియకు సంబంధించిన బ్యానర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి, ఖానాపూర్ ఈఆర్ఓ గంగాధర్, రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ వల్ల పిల్లలకు ప్రత్యేక కళలలో ప్రావీణ్యం లభిస్తుంది

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం అన్ని అంశాలలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ పిలుపు**
**ఆటల వల్ల శారీరక, మానసిక దృఢత్వం లభిస్తుంది ఆదిలాబాద్ లో ఉత్సాహంగా పాల్గొన్న 270 మంది విద్యార్థి ని, విద్యార్థులు, చిన్నారులు**
**జిల్లాలో 5 చోట్ల 550 మంది విద్యార్థులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, నార్నూర్, బోథ్ లలో ఏకకాలంలో ప్రారంభం**
**కబడ్డీ, వాలీబాల్, కరాటే, టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగ, క్రికెట్, పిఈటి లలో నెల రోజుల పాటు శిక్షణ**
**వేసవి కాలంలో విద్యార్థులకు ఆటవిడుపుగా సమ్మర్ క్యాంప్**
**క్రమశిక్షణ, ఆరోగ్యం పిల్లలకు అందడానికి పోలీసుల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వాహణ**

**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** "పోలీసులు మీకోసం" అనే కా ర్యక్రమంలో భాగంగా వేసవి కాలంలో పిల్లలకు ఆట విడు పుగా ఉండాలని మొబైల్ ఫోన్ ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండడానికి, పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చిన్ననాటి నుండి పిల్లలకి, విద్యార్థినీ విద్యార్థు లకు వ్యాయామం శిక్షణ అం దించి ఉన్నత స్థానాలకు ఎద గాలనే సదుద్దేశంతో జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ దూర దృష్టి, ఆలోచన తోజిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 5 చో ట్ల ఏకకాలంలో నెల రోజుల పాటు సమ్మర్ క్యాంపును సోమ వారం ప్రారంభించడం జరిగింది అని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపు ఆదిలాబాద్ జిల్లా లో ఆదిలాబాద్ పట్టణం లోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ (270), ఇచ్చోడ పోలీస్ స్టేష న్ (90), ఇంద్రవెల్లి పోలీస్ స్టే షన్(80), నార్నూర్ (50), బో థ్ (60) పోలీస్ స్టేషన్లలో సోమవారం ఏకకాలంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో జిల్లా వ్యాప్తంగా దాదాపు 550 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలలో శిక్షణను తీసుకోనున్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత, చి న్నారులకు ఒకే అంశంపై పదే పదే శిక్షణను అందించడం ద్వారా వారు ఆ కళలలో నిష్ణా తులై ఉన్నత స్థానానికి ఎదు గుతారని తెలిపారు. పోలీసు లకు, ప్రజలకు మధ్య ఉన్న స త్సంబంధాలు ఇలాంటి కార్య క్రమాల వల్ల మెరుగు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఆటల వల్ల పిల్లలకు, విద్యార్థినీ విద్యార్థులకు మానసిక శా రీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు ఆటవిడుపుగా ఉంటుందని అన్ని రంగాలలో సరైన శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు పిల్లలను మంచి మార్పును తీసుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సహకరించిన తల్లిదం డ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో పోలీసుల ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగ, కరాటే, కబడ్డీ, క్రికెట్, వాలీ బాల్,



బాస్కెట్ బాల్, పిఈటీతో పాటు సమ్మర్ క్యాంపులో కొన్ని ప్రత్యేకమైన రోజులలో పో లీస్ స్టేషన్ సందర్శన, నిర్వహణ, జైలు సందర్శన, పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న జాగిలాల పనితీరు పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించను న్నట్లు తెలిపారు. తదుపరి జిల్లా ఎస్పీ చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అ ధ్యాపకులచే అందిస్తున్న కరా టే విభాగాన్ని సందర్శించి, ప్ర త్యేకంగా కరాటే, యోగ, పి ఈ టి, వాలీబాల్, ఆర్చరీ నిష్ణా తులచే ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. చిన్నారులతో కలిసి ఆర్చరీ, వాలీబాల్ ఆడి సమ్మర్ క్యా పును ప్రారంభించారు. ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్, ఇన్స్ పెక్టర్లు కె నాగరాజు, బిసునీల్ కుమార్, ప్రేమ్ కుమార్,జి శ్రా వణ్, రిజర్వ్ ఇన్స్ పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, కరా టే మాస్టర్ ప్రవీణ్, యోగ మా స్టర్ చైతన్య, పీఈటి సందీప్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇంద్రవెల్లి లో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్, ఇచ్చోడలో సీఐ బండారి రాజు, బోథ్ సీఐ డి గురుస్వామి, నా ర్నూర్ లో సిఐ అంజమ్మ చేతుల మీదు గా ఈ సమ్మర్ క్యాంపులు ప్రా రంభించారు.

# ప్రభుత్వం అన్నదాతలను ఆదుకుంటుంది

**బోథ్, మే 4 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలం కన్గుట్ట గ్రామం లోని మొక్క జొన్న జొన్న పంట ప్రమాదవశత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అవడం తో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించి రైతుల ను రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేటా అన్వేష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంట అగ్గి పాలవడం దురదృష్టకరం అని, నిన్న సమయస్ఫూర్తితో స్పందించి మంటలు అర్పడానికి ప్రయత్నం చేసిన గ్రామస్తులను అభినందించారు, పంట నష్ట పోయిన రైతులు అధైర్య పడొద్దని ఈ సంఘటన పై ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం తరపున జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతులకు ధైర్యాన్ని ఇవ్వడానికి తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేటా అన్వేష్ రెడ్డి ని పంపించిందని, పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులకు నష్ట పరిహారం అందించడానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు స్పందించిన పాపాన పోలేదని కాబట్టి వారి కల్లి బొల్లి మాటలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ , జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లె పూల నర్సయ్య , జిల్లా



సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు అసిఫ్ ఖాన్ ,నిర్మల్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది మల్లా రెడ్డి ,బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ ,బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ ఆత్మ కమిటీ డైరెక్టర్ నారాయణ ,ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కుంర సత్యవతి కోటేష్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బూరుగుల మల్లేష్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి ,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు లోలపు పోశెట్టి గారు,ఆడే వసంత్ గారు,ఆత్రం సుశీలా,బోథ్ బ్లాక్ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి,బోథ్ నియోజకవర్గ ఓబీసీ సెల్ కన్వీనర్ భోజన్న , జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ లు వెల్మ వినయ్ రెడ్డి బజార్ హత్నూర్ మండలం అధ్యక్షులు జల్కె పాండురంగ్, ఇచ్చోడా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ్ రెడ్డి , కాంగ్రెస్ సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ని సన్మానించిన రెడ్డి సంఘం నేతలు



**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన బో రంచు శ్రీకాంత్ రెడ్డి ని సోమ వారం ఆదిలాబాద్ జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో అ ధ్యక్షులు నల్లానారాయణరెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డిని శాలు వాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గోపిడి రాంరెడ్డి, కో శాదికారి కిష్టారెడ్డి, రెడ్డి బంధువులు నవీన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అడ్డి ప్రకాష్ రెడ్డి, ముడుపు కేదారేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, భూమారెడ్డి, సురేందర్ రెడ్డి, పోతారెడ్డి, ప్రమోద్‌రెడ్డి, భోజారెడ్డి, భూపతిరెడ్డి, జలేందర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, సవేన్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## బక్రీద్ సందర్భంగా జిల్లాలో 7 చెక్ పోస్టుల ఏర్పాటు

**అక్రమ పశువుల రవాణాను పూర్తిగా అడ్డుకోవాలి**

**చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి**

**24 గంటలు, షిఫ్ట్ విధానంలో విధుల నిర్వహణ చేపట్టాలి**

**ప్రతిక్షణం అప్రమత్తతతో వా హనాల తనిఖీలు జరగాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** ఈనెల 27వ తారీఖున జరగ నున్న బక్రీద్ పండుగ సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏడు చెక్పోస్టులను ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణాను అరికట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ తెలిపారు. సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా పిప్పర్ వాడ (జైనథ్),ఆనంద్ పూర్ (జైనథ్),శంకర్ గూడ (బేల), లక్ష్మీపూర్ (తలమడుగు), లోకారి (గాదిగూడ),ఉట్నూర్ ఎక్స్ రోడ్ (ఉట్నూర్),ఘన్ పూర్ (బోథ్)ఈ ఏడు చెక్ పోస్ట్ లలో జిల్లా పోలీస్ సిబ్బంది చే 24 గంటలు తనిఖీలు ని ర్వహించేలా ఏర్పాట్లు చేయ డం జరిగిందని తెలిపారు. సో మవారం ఆదిలాబాద్ వన్ టౌ న్ పోలీస్ స్టేషన్లో చెక్పోస్ట్ సి బ్బందికి జిల్లా ఎస్పీ పలు సూ చనలు చేశారు. చెక్పోస్ట్ కు వ చ్చే ప్రతి ఒక్క వాహనాన్ని క్షు ణ్ణంగా తనిఖీ చేయాలని, ఎ లాంటి పశువుల అక్రమ రవా ణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చెక్పోస్ట్‌లో ఐదు అంతర్రాష్ట్ర చెక్పోస్టులు ఉండగా ఎస్ఐ స్థాయి అధికారిచే పర్యవేక్షణ కొనసాగు తుందని తెలిపారు. సిబ్బంది షిఫ్ట్ విధానంలో విధుల నిర్వాహణ చేపట్టాలని ప్రతిక్షణం అప్రమత్తతో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. పశువులతో ఉన్న వాహనాలలో సరైన పత్రాలను, పశువుల యొక్క స్థితిగ తులను పరిశీలించాలని తెలి పారు. వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న పశువులుల భించినట్లయితే వెంటనే నిర్దే శించిన గోశాలలకు తరలించాలని తెలిపారు. జిల్లాలో ఎండలు మండిపోతున్న సందర్భంలో సిబ్బంది చెక్పోస్టుల వద్ద జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని తెలిపారు. ఒకవేళ వాహనాలు తనకి జరుగుతు న్న సందర్భంలో ఎలాంటివా హనమైన ఆపకుండా ఎదిరించి పారిపోయినట్లయితే వెం టనే జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని తదుపరి సిబ్బందికి సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమా ర్, కె నాగరాజు, ప్రేమ్ కుమార్, జి శ్రావణ్, సిహెచ్ రమేష్, రిజర్వ్ ఎస్ఐలు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాల ఎంపిక ప్ర క్రియలో భాగంగా ఇంటర్వ్యూ లకు హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 4 (ప్రజా జ్యోతి)** మీ సేవా కేంద్రాల నిర్వహణకు సంబంధించి నిర్వహించిన ఆ ర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధిం చిన అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరు కావా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తె లిపారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ మీ సేవా కేంద్రాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొన సాగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 2న నిర్వ హించిన అర్హత పరీక్ష ఫలితాల ఆధారంగా ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ అసలు విద్యార్హత సర్టిఫికెట్లు, గుర్తింపు పత్రాలు, ఇతర అవసర మైన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో రేపు (మంగళ వారం) ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ఇంట ర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.ఇంటర్వ్యూకు ఆలస్యంగా హాజరైన వారు లేదా అవసరమైన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు సమర్పించని వారికి అవకాశం ఇవ్వబ డదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు సమయపాలన పాటించి, ముందస్తుగా హాజరు కావాలని కోరారు.

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**పోలీసుల పట్ల నమ్మకం పెరి గేలా విశ్వాసం కలిగించాలి**

**పోలీసు ముఖ్య కార్యాలయం నందు 24 ఫిర్యాదుల స్వీకరణ**

**ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు**

**ఎలాంటి అసాంఘిక కార్యక లాపాల సమాచారం 87126 59973 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలకు శాశ్వత ప రిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపా రు. ప్రతి సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో నిర్వహించే ప్రజా ఫిర్యాదులను ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదు దారుల తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలిపారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి శాశ్వత పరిష్కారాలు చూపాలని, బాధితుల పట్ల బాధ్యతాయు తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరిం చినప్పుడు పోలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 24 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, తదితర విషయాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసంఘిక కార్యకలాపాల పై ఎలాంటి సమాచారం ఉన్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలుపాలని, స



మాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు. గంజాయి, గుడుంబా, పేకాట, మాదకద్ర వ్యాలు, ఎలాంటి వాటిపైన అయిన సమాచారం అందించవచ్చు అని, ఈ వాట్సాప్ నంబరు నేరుగా జిల్లా ఎస్పీకి నిర్వ హించబ డుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం





**జిల్లా కలెక్టర్ రాజర్షిషా సత్వర పరిష్కారానికి ఐటి డిపికృషి**

**పిఓ మంద మకరందు ప్రజా సంక్షేమమే లక్ష్యం**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

**ఆదిలాబాద్ బ్యూరో,మే 4, (ప్రజా జ్యోతి)** గ్రామస్థుల సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకొని, వాటిని నిర్ణీత కాల పరిమితిలో పరి ష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని హీ రాపూర్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు, ఐటిడి ఏ పిఓ మంద మకరందులతో కలిసి ఆయన 'ప్రజావాణి' గ్రామ సభ, 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని కలెక్టర్, పిఓ, ఎమ్మెల్యే కొము రం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను 10 నుంచి 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని, ఏడు ఆవాస ప్రాంతాలకు రూ. 25 లక్షలతో త్రాగునీటి సౌకర్యం కల్పిం చేందుకు ప్రతిపాద నలు సిద్ధం చేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అటవీ హక్కు పత్రాలు, రెవెన్యూ పట్టాల సర్వే ప్రక్రియ కొనసా గుతోందని తెలిపారు. వ్యవ సాయ వారోత్సవాల్లో భాగంగా రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలని, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీ య ఎరు వులను ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే తీ సుకో వాలని, నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రజావాణి కార్య క్రమాన్ని కేవలం జిల్లా కేంద్రాని కేపరిమితం చేయకుండా, డి విజన్, మండల స్థాయిల్లోనూ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి దరఖాస్తును 30 రో జుల్లోగా పరిష్కరించి, బాధి తులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, నియోజకవర్గ రహదారుల కోసం రూ. 36 కోట్లు కేటాయించగా, అందులో హీరాపూర్ రోడ్డు పనులకే రూ. 12 కోట్లు వ్యయంతో చే పట్టనున్నట్లు తెలిపారు. ముత్నూర్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో 100 పడకల ఆసుపత్రి ఏర్పా టుకు చర్యలు తీసుకుంటు న్నామని, హీరాపూర్‌ను పైల ట్ ప్రాజెక్ట్ కింద పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా మార్చేందు కు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నారని వెల్లడించారు. గిరి జన విద్యార్థుల పర్యవేక్షణకు వాట్సాప్ మానిటరింగ్ వ్యవ స్థను తెచ్చామన్నారు. ఐటిడి ఏ పీఓ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను 'గ్రీవెన్స్' రూపంలో నమోదు చేసుకొని రసీదు తీసుకోవాలని సూచించారు. 21 విభాగాలను సమన్వయం చేస్తూ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పలువురు రైతులకు పలువురికి భూసార పరీక్షవిశ్లేషణ ధృవీకరణ ప త్రాలను అందజేసి, విద్యుత్ జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్, పిఓ, ఎమ్మె ల్యే ఆవిష్కరించారు. ఈ కా ర్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఏపీవో పీవీటీజీ ఆత్రం భాస్కర్, డీడీ అంబాజీ, ఈఈ తానాజీ, జీసీసీ డీఎం సందీప్, స్థానిక సర్పంచి తొడ సం లక్ష్మీ, పంచాయతీ కార్యద ర్శి రజనీకాంత్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన ప రిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 4 (ప్రజా జ్యోతి)** ప్రజావాణి కార్యక్రమంలో స్వీక రించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధా న్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు క లెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చి త్రు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరిం చారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తు ను సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి త క్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరిం చి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూ పాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉందని పేర్కొన్నారు. ఇం దిరమ్మ ఇళ్ల మంజూ రు, పించ న్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా విన తులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీల ను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ మనోహర్, ఏవో వర్ష, వివి ధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ ఏ ఓ దామోదర్ స్వామి**

**ఉట్నూర్, మే 4 (ప్రజాజ్యోతి )**ప్రతీ వారం నిర్వహించే ప్రజావాణికార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ఏఓ దామోదర్ స్వామి అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇచ్చోడ మండలం ఇచ్చోడ గ్రామానికి చెందిన నవీన్ తనకి ఏదైనా ఉద్యోగం కల్పించామని, ఉట్నూర్ మండలం ఉట్నూర్ గ్రామానికి చెందిన కనక మమత తనకు పెన్షన్ కావాలని అర్జీ కోరారు. వాంకిడి మండలం శేఖర్ పల్లి గ్రామానికి చెందిన కూరెసంగ సేకు తనకు రైతు భరోసా మంజూరు కల్పించామని అర్జీ కోరారు, ఇంద్రవెల్లి మండలం ధానోర గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని అర్జీ, బోథ్ మండలం రెండపల్లి గ్రామానికి చెందిన రేణుక తనకు స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పించాలని అర్జీ కోరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ విద్యాశాఖ అధికారి గూడెం చందన్, ఐటీడీఏ వీడి అంబాజీ జాదవ్, ఈఈ తానా జీ జాదవ్ సంబంధిత అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుం డా యాసంగి వారి ధాన్యము కొనుగోలు చేపట్టాలి



**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 4 (ప్రజా జ్యోతి)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుం డా యాసంగి వరి ధాన్యము కొనుగోలు చే యాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తశీకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హై దరాబాద్ లోని రాష్ట్ర సచివా లయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికా రులతో మంత్రులు పొన్నం ప్రబాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి రామకృష్ణా రా వు, పౌర సరఫరాల శాఖ కమి షనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి ఆయన విడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాలుకు రుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాల న్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియజేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మైచర్ యంత్రాలు, ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని, ఎక్కడ కుడా జాప్యం, చేయకుడదని, హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాల న్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, పౌర సరఫరాల శాఖ అధికారులు నందిని, సుధారాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఉట్నూర్, మే 4 (ఆంధ్రప్రభ )** జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ప్రభుత్వం మందిని చేసిన వాహనాలతో స్వయం ఉపాధి పొందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన అమృతకు ఆసిఫాబాద్ నియోజకవర్గం లోని జైనూర్ మండలం జ0గాం గ్రామానికి చెందిన శశికళకు అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనాలు మంజూరు కాగా వాటిని సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నూతన వాహనాల్లో ఎమ్మెల్యే కూర్చొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లా పరిశ్రమల కేంద్రం నుండి మంజూరైన వాహనాలను సక్రమంగా నడుపుకొని ఆర్థికలబ్ది పొందాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వాహనాలు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిసిసి ఉపాధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, నాయకులు గాటే రామారావు,కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**

**ములుగు :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాహశీల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## పంటలను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

**దండేపల్లి :** ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమాషా చేస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపల్లి విజిత్ రావు మండిపడ్డారు. ఎలాంటి తరుగు షరతులు లేకుండా రైతులు పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటలను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధాన్యానికి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బస్తాకు 3 కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంట అయిన తర్వాత తరలించడానికి బ్యాగుకు రూ. రెండు చొప్పున ఇవ్వాలని లారీ యజమానులు అడుగుతున్నారని అన్నారు. మొక్కజొన్న పంటను ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, 40 క్వింటాల్ల వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించడంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరిస్తానని, రైతులు నష్టపోకుండా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడం బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన విరమించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ అక్కల రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

## కొత్తదాంరాజ్‌పల్లిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి నెల వేతనం అందజేత

**మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజ్పల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివిన పోలాస ధరణి అనే విద్యార్థినికి ఇటీవల విడుదలైన ఫలితాల్లో పాఠశాల టాపర్ గా నిలిచింది. కాగా ఆమెకు స్థానిక గ్రామసర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి తనకు వచ్చే నెల వేతనాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యా రంగం అభివృద్ధికి తన వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్, నాయకులు బద్దం నర్సారెడ్డి, సుధాకర్ రెడ్డి, మామిడి రాజశేఖర రెడ్డి, నిగ రవి, ఎగ్యారపు రాకేష్, బద్దం వెంకట్, సురకంటి సంతోష్, గంగారాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముల్కనూరులో సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన

**చిగురుమామిడి :** పంటల మార్పిడీ, సేంద్రియ సాగు విధానాలపై మండలంలోని ముల్కనూర్ గ్రామపంచాయతీ ఆవరణలో జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు వివిధ పంటల సాగు పద్ధతులు, నేల ఆరోగ్యం, సేంద్రియ ఎరువుల వినియోగం పలు అంశాలపై సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి అవగాహన నిర్వహించారు. రైతులు నిరంతరం ఒకే పంట వేయడం వల్ల భూమిలో భూసారం పోషకాలు తగ్గిపోతాయని, పంట మార్పిడీ ద్వారా లోటును భర్తీ చేయవచ్చన్నారు.తెలంగాణ వార్తలు పంట ఎంపికలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని, సంబంధిత ఏఈఓల సూచనలు పాటించాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు, యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటలను పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, విత్తన ధ్రువీకరణ అధికారి నవీన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్,

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి.. కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి

**కోరుట్ల :** కోరుట్ల డివిజన్ స్థాయిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరుట్ల ఆర్‌డీవో జీవాకర్ రెడ్డి పేర్కొన్నారు. కోరుట్ల పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను డివిజన్ స్థాయి అధికారులు, తహసీల్దార్లతో కలిసి ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుంచి ప్రజలు సమస్యలు విన్నవించు కోడానికి ప్రజావాణికి వచ్చారని తెలిపారు. అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించాలని, సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 ఫిర్యాదులు అందినట్లు ఆర్డీవో వివరించారు. ఇందులో రెవెన్యూ విభాగానికి సంబంధించి 7 దరఖాస్తులు, మున్సిపల్-01, పంచాయతీ రాజ్-01 వినతులు వచ్చాయని తెలిపారు. ప్రతీ సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డీఈ ఈ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ రెవెన్యూ, విద్యుత్,